ఉపాధ్యాయుల సర్దుబాటుకు సర్కారు అనుమతి

జూన్ 13 నాటికి ప్రక్రియ పూర్తి చేయాలి :

పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నరసింహారెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సర్దుబాటుకు సర్కారు అనుమతి ఇచ్చింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవి నరసింహారెడ్డి శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులు తక్కువున్న చోట ఎక్కువ మంది ఉపాధ్యాయులుంటే వారిని విద్యార్థులు ఎక్కువున్న పాఠశాలలకు సర్దుబాటు చేయాలని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. జిల్లా స్థాయిలో కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. సరైన కారణాలుంటేనే సర్దుబాటు చేపట్టాలని సూచించారు. విద్యార్థులు తక్కువగా ఉండి ఉపాధ్యాయులు ఎక్కువున్న వారిని కమిటీ గుర్తించాలని తెలిపారు. ముఖ్యంగా గిరిజన ఆవాస ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను మైదాన ప్రాంతాలకు సర్దుబాటు చేయొద్దని ఆదేశించారు. మైదాన ప్రాంత ఉపాధ్యాయులు గిరిజన ఆవాస ప్రాంతాల్లో అవసరముంటే సర్దుబాటు చేయాలని కోరారు. పరస్పర బదిలీలపై వెళ్లిన ఉపాధ్యాయులను పని ఉన్న పాఠశాలలకు పంపించాలని సూచించారు. అయితే ఉపాధ్యాయులు పనిచేస్తున్న జిల్లాల్లోనే ఈ సర్దుబాటు చేయాలని కోరారు. ఈ సర్దుబాటు పూర్తిగా తాత్కాలికమని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల జీతాలు పాత పాఠశాల నుంచే తీసుకోవాలని తెలిపారు. ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను వచ్చేనెల 13 నాటికి పూర్తి చేయాలని కోరారు. వారు కొత్త పాఠశాలల్లోనే విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల అవసరం ఉన్న పాఠశాలల వివరాలు, ఉపాధ్యాయుల సమాచారాన్ని జూన్ 30 నాటికి పాఠశాల విద్యాశాఖ సంచాలకులకు అందించాలని సూచించారు.

పిల్లల్ని పెంచమంటూ టీచర్లను తొలగిస్తారా? : టీఎస్‌యూటీఎఫ్

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచాలనీ, అభ్యసనా సామర్థ్యాలను పెంచాలనీ, అందుకు ఉపాధ్యాయులే బాధ్యత వహించాలని విద్యాశాఖ అధికారులు చెప్పారని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు చావ రవి, ప్రధాన కార్యదర్శి ఎ వెంకట్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పుడు సర్దుబాటు పేరుతో ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయుల్లేకుండా చేయడం దారుణమని పేర్కొన్నారు. ప్రభుత్వ బడుల్లో ఏటా విద్యార్థుల నమోదు తగ్గుతున్నదని తెలిపారు. ఈ ఏడాది నమోదు పెంపు కోసం సమిష్టిగా కృషి చేద్దామంటూ చెప్పిన అధికారులు ఏకపక్షంగా సర్దుబాటు ఉత్తర్వులివ్వడం ఏమిటని ప్రశ్నించారు. అధికారుల మాటలు నమ్మి సామాజిక బాధ్యతగా వేసవి సెలవుల్లోనే విద్యార్థుల నమోదు కోసం టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో ప్రచారజాతాలతో క్యాంపెయిన్ నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు. కానీ వాటిని నీరుగార్చే విధంగా ప్రభుత్వ చర్యలున్నాయని విమర్శించారు. పాఠశాలలు ప్రారంభం కాకుండానే విద్యార్థుల నమోదును పట్టించుకోకుండా జూన్ 13 నాటికే సర్దుబాటు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదని తెలిపారు. ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలనీ, తరగతికొక ఉపాధ్యాయుడుండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 40 మంది పిల్లల వరకు ఇద్దరు, 41 నుంచి 60 మంది పిల్లల వరకు ముగ్గురు, 61 నుంచి 90 వరకు నలుగురు టీచర్లుండాలని కోరారు. ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయుల సర్దుబాటు పేరుతో ఇతర బడులకు తరలించాలనే నిర్ణయం ప్రాథమిక విద్యారంగానికి గొడ్డలిపెట్టని విమర్శించారు. దాన్ని తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ, పౌర సంఘాలతో ఐక్య పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు.

సర్దుబాటు ఉత్తర్వులు లోపభూయిష్టం : టీఎస్‌పీటీఏ

ఉపాధ్యాయుల సర్దుబాటు ఉత్తర్వులు లోపభూయిష్టంగా, అశాస్త్రీయంగా ఉన్నాయని టీఎస్‌పీటీఏ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ షౌకత్‌అలీ విమర్శించారు. ఆ ఉత్తర్వులను సవరించాలని కోరారు. బడిబాట కార్యక్రమం తర్వాత నమోదైన విద్యార్థుల సంఖ్య ఆధారంగా చేపట్టాలని సూచించారు. గతేడాది నమోదును ప్రామాణికంగా తీసుకుని సర్దుబాటు చేయడం తిరోగమన చర్య అని తెలిపారు.

RESPONSE INFORMATICS LIMITED
CIN: L72200TG1996PLC025871
REGISTERED OFFICE: 3rd Floor, 1-89/3/4, Raghuma Towers, Hi-Tech City Road, Madhapur, Hyderabad, Telangana-500081,
website: www.responseinformaticsltd.com

31 మార్చ్, 2025తో ముగిసిన నాల్గవ త్రైమాసికం మరియు ఆర్థిక సంవత్సరానికి రెస్పాన్స్ ఇన్ఫర్మాటిక్ లిమిటెడ్ యొక్క ఆడిట్‌చేసిన స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలు మరియు 31 మార్చ్, 2025తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి ఆడిట్‌చేసిన స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఫలితాల నివేదిక (సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోస్యూర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 47ను అనుసరించి)

31 మార్చ్, 2025తో ముగిసిన నాల్గవ త్రైమాసికం మరియు ఆర్థిక సంవత్సరానికి రెస్పాన్స్ ఇన్ఫర్మాటిక్ లిమిటెడ్ యొక్క ఆడిట్‌చేసిన స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలు మరియు 31 మార్చ్, 2025తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి ఆడిట్‌చేసిన స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఫలితాల బిఎస్ఇ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్: (www.bseindia.com) మరియు కంపెనీ వద్ద https://www.responseinformaticsltd.com/wp-content/uploads/2025/05/Board-meeting-Outcome-29-05-2025.pdf నుండి కూడా పొందవచ్చును.

వాటిని ఈ క్యూఆర్ కోడ్ ద్వారా కూడా పొందవచ్చును.

తేది : 31 మే, 2025
ప్రదేశం : హైదరాబాద్

For Response Informatics Limited
సం/-
రామక్రిష్ణ ప్రసాద్ మక్కెన
చీఫ్ ఫైనాన్సియల్ ఆఫీసర్

నేడు మిస్ వరల్డ్ ఫైనల్స్

హైటెక్స్ వేదికగా కార్యక్రమం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

72వ మిస్ వరల్డ్ గ్రాండ్ ఫైనల్స్ హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో మే 31న సాయంత్రం 6:30 గంటలకు జరగనుంది. ఈ మేరకు మిస్‌వరల్డ్ నిర్వాహకులు ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రపంచవ్యాప్తంగా 108 మంది వివిధ దేశాల పోటీదారులు అందం, ఉద్దేశం, ఐక్యతను జరుపుకునే ఈ కార్యక్రమంలో మిస్ వరల్డ్ కిరీటం కోసం పోటీపడతారు. సుమారు 20 రోజుల పాటు జరిగిన వివిధ కార్యక్రమాల్లో వీరంతా పాల్గొని తమ ప్రతిభను చాటటంతో పాటు, రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాంతాలను సందర్శించారు. తెలంగాణ జరూర్ ఆనా నినాదాన్ని ప్రపంచవ్యాప్తం చేశారు. ఫైనల్స్‌కు మిస్ వరల్డ్ 2016 స్టెఫానీ డెల్ వాలె, భారతీయ ప్రెజెంటర్ సచిన్ కుంభర్ హోస్ట్‌లుగా వ్యవహరిస్తారు. బాలీవుడ్ తారలు జాక్వెలిన్ ఫెర్నాండెజ్, ఇషాన్ ఖట్టర్ ఫైనల్స్‌లో స్టేజ్‌పైన లైవ్ ప్రదర్శనలు ఇవ్వనున్నారు. ప్రముఖ మానవతావాది, నటుడు సోనూ సూద్‌కు మిస్ వరల్డ్ హ్యూమా నిటేరియన్ అవార్డు ప్రదానం చేయనున్నారు. ఆయన ఫైనల్స్‌కు న్యాయ నిర్ణేతగా కూడా వ్యవహరి స్తారు. ఇతర జ్యూరీలుగా సుధా రెడ్డి, డాక్టర్ కారినా టర్రెల్ (మిస్ ఇంగ్లాండ్ 2014), మిస్ వరల్డ్ సీఈఓ జూలియా మోర్లీ ఉన్నారు. మిస్ వరల్డ్ 2017, బాలీవుడ్ నటి మనుషి చిల్లర్ ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా కనిపించనున్నారు. ఈ గ్రాండ్ ఫినాలే కార్యక్రమం భారతదేశంలో సోనీ లివ్‌లో లైవ్ స్ట్రీమ్ అవుతుంది. కొన్ని దేశాల్లో జాతీయ టెలివిజన్‌లో ప్రసారం అవుతుంది. ప్రపంచవ్యాప్తంగా www.watchmissworld.com ద్వారా హై డెఫినిషన్‌లో అందుబాటులో ఉంటుంది.

ఫైనల్స్‌లో ఎంపిక విధానం ఇలా.....

- 108 మంది పోటీదారుల నుండి, ప్రతి ఖండం (అమెరికా అండ్ కరీబియన్, ఆఫ్రికా, యూరప్, ఆసియా అండ్ ఓషియానియా) నుంచి 10 మంది సెమీ ఫైనలిస్టులు, మొత్తం 40 మంది క్వార్టర్ ఫైనల్స్ కు చేరతారు.
- కొందరు పోటీదారులు ఫాస్ట్-ట్రాక్ ఛాలెంజ్‌ల ద్వారా ఇప్పటికే క్వార్టర్ ఫైనల్స్ కు చేరుకున్నారు,

వారి వివరాలు...

అమెరికా అండ్ కరీబియన్: హెడ్ టు హెడ్ ఛాలెంజ్ ద్వారా అన్నాలిసే నాంటన్ (త్రినిటాడ్ అండ్ టొబాగో),

టాప్ మోడల్ ద్వారా ఆరెలీ జోకిమ్ (మార్టినిక్),

బ్యూటీ విత్ ఎ పర్పస్ ద్వారా వలెరియా పెరెజ్ (ప్యూర్టో రికో), మల్టీ మీడియా అవార్డు ద్వారా మైరా డెల్గాడో (డొమినికన్ రిపబ్లిక్).

ఆఫ్రికా: హెడ్ టూ హెడ్ ఛాలెంజ్ ద్వారా ఫైత్ బ్వాల్యా (జాంబియా),

టాప్ మోడల్ ద్వారా సెల్మా కమన్య (నమీబియా), బ్యూటీ విత్ ఎ పర్పస్ ద్వారా నటాషా న్యోన్యోజి (ఉగాండా), మల్టీ మీడియా అవార్డు ద్వారా ప్రిన్సెస్ ఇస్సీ (కామెరూన్).

యూరప్: స్పోర్ట్ ఛాలెంజ్ ద్వారా ఎలిసే రండ్మా (ఎస్టోనియా), హెడ్ టు హెడ్ ఛాలెంజ్ తో పాటు బ్యూటీ విత్ ఎ పర్పస్ ద్వారా మిల్లీ మే ఆడమ్స్ (వేల్స్), టాప్ మోడల్ ద్వారా జాస్మిన్ గెర్వార్ట్ (ఐర్లాండ్), మల్టీ మీడియా అవార్డ్ ద్వారా ఆండ్రియా నికోలిచ్ (మాంటెనెగ్రో).

ఆసియా అండ్ ఓషియానియా: టాలెంట్ అండ్ బ్యూటీ విత్ ఎ పర్పస్ ద్వారా మోనికా కెజియా సెంబిరింగ్ (ఇండోనేషియా), హెడ్ టు హెడ్ ఛాలెంజ్ ద్వారా ఇడిల్ బిల్గెన్ (టర్కీ), టాప్ మోడల్ ద్వారా నందిని గుప్తా (భారతదేశం), మల్టీ మీడియా అవార్డు ద్వారా ఓపల్ సుచాతా (థాయిలాండ్).

- మిగిలిన సెమీ ఫైనలిస్టులు వ్యక్తిగత ఇంటర్వ్యూల తర్వాత జడ్జ్‌ల ప్యానెల్ ద్వారా ఎంపిక చేయబడతారు. ఎంపికైన వారి వివరాలను ఫైనల్ షో సమయంలో వెల్లడిస్తారు.
- క్వార్టర్ ఫైనల్స్ నుంచి, ప్రతి ఖండం నుండి టాప్ 5, ఆ తర్వాత టాప్ 2, మరియు చివరిగా 4 ఖండ విజేతలు ఎంపికవుతారు. వారు చివరి ప్రశ్నకు సమాధానం ఇవ్వడం ద్వారా కొత్త మిస్ వరల్డ్ ఎన్నిక వుతుంది.

ప్రస్తుత మిస్ వరల్డ్ క్రిస్టినా పిస్కోవా (71వ మిస్ వరల్డ్) కొత్త మిస్ వరల్డ్ విజేతకు కిరీటం అంద జేస్తారు.

SOLANA BIOFUELS LIMITED (Formerly Southern Online Bio Technologies Limited)
(CIN: L72900TG1998PLC030463)
Regd Office: A3, 3rd Floor, Office Block Samrat Complex, Saifabad, Hyderabad-500 004, Telangana, India. Phone : +91 40 2324 1999, +91 40 4434 1999, Fax : +91 40 2324 1444, E-Mail: info@sol.net.in
Corporate Office : Flat No. 602, 6th Floor, Swarna Jayanthi Complex, Beside Maitrivanam, Ameerpet, Hyderabad, 500038, Telangana, India. Phone: 040-23746600

Extract of Audited Financial Results for the Quarter and Financial Year ended 31st March, 2025 (Amount in ₹Lakhs)

Particulars	Standalone				
	Quarter Ended			Year Ended	
	31.03.2025 (Audited)	31.12.2024 (Unaudited)	31.03.2024 (Audited)	31.03.2025 (Audited)	31.03.2024 (Audited)
Total Income from Operations	2467.31	3167.22	1599.92	14741.67	6732.85
Net Profit / (Loss) for the period (Before Tax, Exceptional and/or extraordinary items)	80.43	-107.74	-130.68	-175.54	-724.30
Net Profit / (Loss) for the period before tax (After Exceptional and/or extraordinary items)	80.43	-107.74	-130.68	-175.54	-724.30
Net Profit / (Loss) for the period after tax (after Exceptional and/or extraordinary items)	80.43	-70.33	-130.68	-111.12	-724.30
Total Comprehensive Income for the period [Comprising Profit / (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)]	80.24	-70.33	-131.67	-112.65	-725.49
Paid up Equity Share Capital	4500	4500	4500	4500	4500
Reserves (excluding Revaluation Reserve)	-840.13	-921.72	-727.48	-840.13	-727.48
Net worth	3659.87	3578.28	3772.52	3659.87	3772.52
Earnings Per Share (of ₹10 /- each) (for continuing and discontinued operations)					
Basic (₹)	0.18	-0.16	-0.29	-0.25	-1.61
Diluted (₹)	0.18	-0.16	-0.29	-0.25	-1.61

Note: The above is an extract of the detailed format of Quarterly / Annual Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the LODR Regulations. The Full format of the Quarterly / Annual Financial Results are available on the websites of the BSE Ltd (www.bseindia.com) and the Company. (www.sol.net.in)

Date: May 29, 2025
Place: Hyderabad

Solana Biofuels Limited
(Formerly Southern Online Bio Technologies Limited)
Sd/-
Dr Devaiah Pagidipati
Chairman & Managing Director (DIN: 05147621)

జీపీఓల నియామకంతో రెవెన్యూ వ్యవస్థ బలోపేతం

సర్కారుకు వి లచ్చిరెడ్డి ధన్యవాదాలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారమే గ్రామ పరిపాలన అధికారుల (జీపీఓ) నియామకం జరుగుతుందని తెలంగాణ డిప్యూటీ కలెక్టర్ల సంఘం అధ్యక్షుడు వి.లచ్చిరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో భూ సమస్యలను పరిష్కరించేందుకే గ్రామానికో అధికారిని నియమించబోతున్నారని తెలిపారు. గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థ బలోపేతంతో భూ సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దే అవకాశం ఏర్పడుతుందని పేర్కొన్నారు. జీపీఓల నియామకంతో రెవెన్యూ వ్యవస్థ కూడా బలోపేతం అవుతుందని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేని శ్రీనివాస్‌రెడ్డి కృషి ఫలితంగానే ఇదంతా సాధ్యమైందని పేర్కొన్నారు.

జీపీఓల నియామకానికి సంబంధించిన ప్రక్రియ వేగవంతంగా సాగుతుందనీ, అందులో భాగంగానే ఇటీవల జీపీఓల నియామకానికి పరీక్షను నిర్వహించారని తెలిపారు. శుక్రవారం పరీక్షా ఫలితాలు విడుదలయ్యాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వి.లచ్చిరెడ్డి, కె.రామకృష్ణ, తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.రాములు, రమేష్ పాక, తెలంగాణ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం, జీపీఓ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు గరికె ఉపేందర్ రావు, లక్ష్మి నరసింహా, రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేని శ్రీనివాస్‌రెడ్డిని కలిసి ధన్యవాదాలు తెలిపారు.

జూన్ 2న జాతీయ పతాకావిష్కరణకు అతిథులను ప్రకటించిన ప్రభుత్వం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

జూన్ 2 తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా రాజధాని హైదరాబాద్‌తో పాటు అన్ని జిల్లా కేంద్రాల్లో అధికారికంగా నిర్వహిస్తున్న వేడుకల్లో జాతీయ పతాకావిష్కరణ చేసేందుకు అతిథులను ప్రభుత్వం ప్రకటించింది. దీనికి సంబంధించిన ఉత్తర్వులను సీఎస్ రామకృష్ణారావు శుక్రవారం విడుదల చేశారు. హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి వేడుకలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారు. మిగిలిన 32 జిల్లాల్లో మంత్రులు, ప్రభుత్వంలోని ఇతర ప్రముఖులు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయనున్నారు. సోమవారం ఉదయం 10 గంటలకు నిర్వహించే ఈ వేడుకల్లో ముందుగా అమరవీరులకు నివాళులర్పిస్తారు. ఆయా జిల్లాల్లో జెండావిష్కరణతో సంబురాలు మొదలవుతాయి.

భద్రాద్రి కొత్తగూడెంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కరీంనగర్‌లో మంత్రి శ్రీధర్‌బాబు, మహబూబ్‌నగర్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావు, ములుగులో మంత్రి సీతక్క, నల్లగొండలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సంగారెడ్డిలో దామోదర రాజనర్సింహ, సిద్దిపేటలో మంత్రి పొన్నం ప్రభాకర్, సూర్యాపేటలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వరంగల్‌లో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, హన్మకొండలో కొండా సురేఖ జెండావిష్కరణలో పాల్గొననున్నారు. వికారాబాద్‌లో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, యాదాద్రి భువనగిరిలో శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తారు. మిగిలిన జిల్లాల్లో ఇతర ప్రముఖులు పాల్గొంటారు. జిల్లాల్లో జరిగే వేడుకల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు భాగస్వాములవుతారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ప్రధాన కార్యాలయాల్లో ఉదయం 9.30 గంటలలోపు జెండావిష్కరణ పూర్తి చేయాలని ఆదేశించింది.

గోవధ చేస్తే కఠిన చర్యలు

అక్రమ రవాణా చేసేవారిపైనా కేసులు : రాష్ట్ర డీజీపీ జితేందర్ హెచ్చరిక

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

బక్రీద్ సందర్భంగా చట్టవ్యతిరేకంగా గోవధ చేసినా, పశువధశాలకు తరలించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీజీపీ జితేందర్ హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జూన్ ఏడో తేదీన బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. కిందిస్థాయి పోలీసు అధికారులు, సిబ్బంది గట్టి నిఘా పెట్టాలని సూచించారు. ఆవులను తరలించే వాహనాలను ఎవరైనా పట్టుకుంటే కంట్రోల్‌రూమ్‌కు ఫోన్ చేయాలని పేర్కొన్నారు. మతవైషమ్యాలను రెచ్చగొట్టేలా ఎవరు వ్యవహరించినా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంఘ విద్రోహ శక్తులు చేసే పదంతులను విశ్వసించొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి ఆవులను తీసుకరాకుండా ఆయా రాష్ట్రాల సరిహద్దుల వద్ద సాయుధ చెక్‌పోస్టులను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అలాగే, అంతర్ జిల్లాల మధ్య కూడా పశువుల అక్రమ రవాణా జరుగకుండా సరిహద్దులో నిఘా వేసేలా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు.

VISTA PHARMACEUTICALS LIMITED
REGD. OFFICE: APIIC, Industrial Estate Gopalaipalli V, Narketpalli Mandal, Plot no 10 to 14 & 16 to 20, Nalgonda , Telangana, 508254; CIN: L24239TG1991PLC012264

31మార్చ్, 2025తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి ఆడిట్‌చేసిన స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాల నివేదిక

మొత్తం లక్షలలో

క్ర. సం	వివరాలు	ముగిసిన త్రైమాసికం			ముగిసిన సంవత్సరం	
		31.03.2025 ఆడిట్‌చేసినవి	ముందటి 31-12-2024 ఆడిట్ చేయనివి	31.03.2024 ఆడిట్‌చేసినవి	31.03.2025 ఆడిట్‌చేసినవి	31.03.2024 ఆడిట్‌చేసినవి
I.	ఆపరేషన్ల నుండి ఆదాయం	323.00	255.5	313.25	1,007.46	1,028.78
II.	ఇతర ఆదాయం	24.06	12.19	9.76	44.06	33.34
III.	మొత్తం ఆదాయం (1+2)	347.06	267.69	323.01	1,051.52	1,062.12
IV.	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపు మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	(106.21)	(180.44)	(9.84)	(528.98)	(517.74)
V	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	(106.21)	(180.44)	(9.84)	(528.98)	(517.74)
VI.	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	(149.57)	(132.23)	9.07	(464.87)	(451.20)
VII	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు (కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(150.81)	(129.60)	8.79	(462.76)	(450.91)
VIII.	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ వాటాకు రూ.10/- చొప్పున)	1,231.04	1,231.04	943.30	1,231.04	943.30
IX	ఈక్విటీ వాటా ఒక్కింటికి రాబడి (ముఖ విలువ వాటాకు రూ.10/- చొప్పున)					-
	ఎ) బేసిక్ ఈపిఎస్ (రూ.లలో)	(0.79)	(0.07)	0.02	(0.79)	(1.03)
	బి) డైల్యూటెడ్ ఈపిఎస్ (రూ.లలో)	(0.79)	(0.07)	0.01	(0.79)	(0.74)

గమనిక: 1) 31 మార్చ్, 2025తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి స్టాండ్‌అలోన్ ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. అవి ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 30.05.2025న నిర్వహించిన వారి సంబంధిత సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే రికార్డుపై తీసుకోబడినవి. కంపెనీ యొక్క చట్టబద్ధమైన ఆడిటర్లు పై ఫలితాలపై ఆడిట్‌ను నిర్వహించారు. 2) సెబీ (లిస్టింగ్ అండ్ అధర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలుచేసిన 31 మార్చ్, 2025తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక సారాంశం పై విధంగా ఉన్నది. ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్ (www.bseindia.com) పై మరియు కంపెనీ వెబ్‌సైట్: (www.vistapharmaceuticals.com) పై అందుబాటులో ఉంటాయి.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 30-05-2025

For Vista Pharmaceuticals Limited
సం/- డా.ధనంజయ అల్లి, పూర్తి కాలపు డైరెక్టర్, డిఐఎన్: 00610909

TCI EXPRESS — LEADER IN EXPRESS
టిసిఐ ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్
CIN: L62200TG2008PLC061781
రిజిస్టర్డు ఆఫీస్: ప్లాట్ నెం.ఎ 306& 307, 1-8-271 నుండి 273, అశోక భూపాల్ చాంబర్స్, ఎస్.పి.రోడ్, సికింద్రాబాద్,500 003, తెలంగాణ.
కార్పొరేట్ ఆఫీస్: ప్లాట్ నెం.84, మూడో అంతస్తు, ఇన్‌స్టిట్యూషనల్ ఏరియా, సెక్టార్-32, గురుగ్రామ్-122001, హర్యానా.
Tel.: + 91 124 2384090-94, E-mail: secretarial@tciexpress.in, Website: www.tciexpress.in

31 మార్చ్, 2025తో ముగిసిన త్రైమాసికం/ సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల నివేదిక

(రూ.కోట్లలో వేరే విధంగా పేర్కొన్నవి తప్ప)

క్ర. సం.	వివరాలు	స్టాండ్‌అలోన్					కన్సాలిడేటెడ్				
		ముగిసిన త్రైమాసికం			ముగిసిన సంవత్సరం		ముగిసిన త్రైమాసికం			ముగిసిన సంవత్సరం	
		Mar 31, 2025	Dec 31, 2024	Mar 31, 2024	Mar 31, 2025	Mar 31, 2024	Mar 31, 2025	Dec 31, 2024	Mar 31, 2024	Mar 31 2025	Mar 31, 2024
		ఆడిట్‌చేసినవి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేసినవి	ఆడిట్‌చేసినవి	ఆడిట్‌చేసినవి	ఆడిట్‌చేసినవి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేసినవి	ఆడిట్‌చేసినవి	ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్‌ల నుండి మొత్తం ఆదాయం (నికర)	313.05	298.89	319.04	1221.14	1260.97	313.41	299.04	319.04	1221.71	1,260.97
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల &/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	27.31	27.41	41.51	120.14	173.97	26.00	25.92	41.51	115.18	173.97
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల&/లేదా అసాధారణ ఐంటలకు తరువాత)	27.31	27.41	41.51	120.14	173.97	26.00	25.92	41.51	115.18	173.97
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల&/లేదా అసాధారణ ఐంటలకు తరువాత)	20.67	20.68	31.59	90.77	131.69	19.36	19.19	31.59	85.81	131.69
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధిలో కంప్రైసింగ్ లాభం (నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత))	21.18	20.10	32.24	90.01	132.26	19.87	18.61	32.24	85.05	132.26
6	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.2/-)	7.68	7.68	7.67	7.68	7.67	7.68	7.68	7.67	7.68	7.67
7	ఇతర ఈక్విటీ				761.65	696.38				756.73	696.32
8	వాటా ఒక్కింటికి రాబడి -ఇపిఎస్ (వార్షికం కానిది)-రూ.లలో										
	బేసిక్ వాటా ఒక్కింటికి రాబడి	5.38	5.39	8.24	23.66	34.36	5.05	5.00	8.24	22.36	34.36
	డైల్యూటెడ్ వాటా ఒక్కింటికి రాబడి	5.37	5.37	8.22	23.59	34.27	5.03	4.98	8.22	22.31	34.27

గమనికలు:
1) సెబీ (లిస్టింగ్ అండ